RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 23 పేజీలు - 5 వెల - 02/- మంగళవారం 17 డిసెంబర్ 2024

## ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

● జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం



అక్షర వేదం/న్యూఢిల్లీ, డిసెంబర్ 16: తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

● సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

● అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం




అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 16: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబం ధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం–ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు

వివరాలు 2లో

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

● 31 లక్షల మందికి ప్రయోజనం

● శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన



అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16: ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు

వివరాలు 2లో



## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

● ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16: తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేప డుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మా ట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్

వివరాలు 2లో

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

● గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు



అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16: హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం

వివరాలు 2లో

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్



● రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్ ● రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్‌బిఐ చెబితే రూ.7 లక్షల చూపి తప్పుదోవ

● విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16: కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014–15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన

వివరాలు 2లో

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒటేయొద్దు : ఢిల్లీ సీఎం అతిషి



అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 16: వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

- అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ
- ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్
- బకాయిల రాష్ట్రమితి అంటూ సీతక్క కౌంటర్



అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు

వివరాలు 2లో

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

**● రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ**

**అక్షర వేదం/న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉందేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్ల చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంట్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

**● అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు: మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు**



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16:** ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

## హైదరాబాద్ కాంగ్రెస్ సమీక్ష రసాభాస.... మంత్రి పదవి కోసం అంజన్ కుమార్ పట్టు..!

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16:** గాంధీభవన్‌లో సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జీ దీపాదాస్ మున్షీ నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా ముగిసింది. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వ్యాఖ్యతో దీపాదాస్ మున్షీ సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. తన కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చినంత మాత్రాన తమ కుటుంబానికి మరో పదవికి ఇవ్వకూడదా? అని అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు.2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన అంజన్ కుమార్ యాదవ్ 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇదిలా ఉంటే అంతకు ముందు దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేస్తేనే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.

## పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

## హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

**● మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్**

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్16:** తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కస్టమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో ముగ్గురు నగరంలో స్థానిక రిసీవర్సుగా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని రాచకొండ సీపీ తెలిపారు. అయితే ఈ పప్పీస్ట్రాను పాలు వాటర్, ఛాయ్‌లో కలుపుకుని తాగుతారు. మరోవైపు, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు.

# డిసెంబర్ 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఇందిరమ్మ ఇండ్ల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...






**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్-16:** ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారుఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్ 16:** ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామ నివాసి బోగ కనకమ్మ తన భర్త భూమయ్య గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎలిగేడు మండలంలో పని చేస్తూ డిసెంబర్ 5 2023 నా మరణించాడని, అతని యొక్క గ్రాచ్యూటీ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదని దాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన బోయిని ఓదెమ్మ తన భర్త జూలై 19, 2023 నాడు మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్‌ని సందర్శించిన సీపీ...





**అక్షర వేదం/బెల్లంపల్లి:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ ను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., తో కలిసి సందర్శించి మొదట అర్మడ్ సిబ్బంది గౌరవ వదనం స్వీకరించి తరువాత బెల్లంపల్లి ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్ లను పరిశీలించారు. ఆర్ఐ లతో మాట్లాడి సిబ్బంది యొక్క వివరాలు, డ్యూటీ ల వివరాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది డ్యూటీ మరియు ప్రతి రోజు జరుగు ప్రోగ్రాం వివరాలు అడగి తెలుసుకున్నారు. హెడ్ క్వార్టర్ గ్రౌండ్ ను పరిశీలించి నూతనం గా వచ్చిన కానిస్టేబుల్ లకు స్పెషల్ పార్టీ విధులు సంబందించిన శిక్షణ కోసం గ్రౌండ్ మరియు బి ఓ ఎ సి అప్టికల్ శిక్షణ సంబందించిన ట్రాక్, అప్టీకల్స్ మరమ్మత్తు, ఫైరింగ్ రెంజ్ నందు టార్గెట్ ల ఏర్పాటు త్వరతగతి న పూర్తి చేయాలనీ ఎఆర్ అధికారులకు సూచించారు. హెడ్ క్వార్టర్స్ ఎప్పుడు పరిశీరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,ఆర్ఐ శ్రీనివాస్ , సంపత్ లు పాల్గొన్నారు.

# 17న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు..!

**అక్షర వేదం/గోదావరిఖని డిసెంబర్16:** ఈనెల 17న గోదావరిఖని సింగరేణి స్టేడియంలో 17న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నామని ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్, సాలోమోన్ రాజులు తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్య ప్రసంగీకులుగా క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ ,వరంగల్ వ్యవస్థాపకులు రేవ.పాల్సన్ రాజు, డైరెక్టర్ జయ ప్రకాష్ లు వ్యవహరిస్తారని తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి క్రైస్తవులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిమ్మీ బాబు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద గాంధీ, వివిధ ఏరియాలో పాస్టర్లు పాల్గొన్నారు.



# రెండవ రోజు గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

- రెండో రోజు ప్రశాంతంగా కొనసాగుతున్న గ్రూప్ -2 పరీక్షలు...
- జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు...



**అక్షర వేదం/పెద్దపల్లి:** రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-2 పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయి అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక రైడ్...

- ఆరుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్, 13,220/- రూపాయల నగదు, ఐదు సెల్ పోన్లు స్వాధీనం



**అక్షర వేదం/కాసిపేట్:** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ (ఐజి) ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్ఐ మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ధర్మారం శివారు అడవి ప్రాంతంలో, కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 13,220/- రూపాయల నగదు, ఐదు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం కాసీపేట పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. నిందితుల వివరాలు..ఎగ్గే .రాజు కుమార్ 38 సం కాసిపేట, వేల్పుల సతీష్ 38సం, ముత్యం పల్లి కాసిపేట్. షేక్ అహ్మద్ 41సం, . చిన్న ధర్మారం. కాసిపేట్.ఎండి యాకిన్, 48సం , చిన్న ధర్మారం. కాసిపేట్. మారం శంకర్ 35,సం,ముత్యం పల్లి కాసిపేట్.సూరం శ్రీనివాస్ 58 సం, చిన్న ధర్మారం. కాసిపేట్

# నిర్భయ్ శిబిరాన్ని పర్యవేక్షించిన జిల్లావైద్య అధికారి...



**అక్షర వేదం/బసంత్ నగర్:** ఈరోజు పెద్దపల్లి జిల్లా బసంత నగర్ లోని వడ్డెర కాలనీలో నిర్వహించుచున్న నిక్షయ్ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా . అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించు చున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట, ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు.వడ్డెర కాలనీ, బసంత నగర్ లో నిర్వహించిన శిబిరం నందు (37) తెమడ పరీక్షలు , అప్పన్నపేట యందు (19) తెమడ పరీక్షలు సేకరించారు. వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ డయాగ్నోసిస్ కేంద్రము కు పంపించారు . అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి (ప్రో (గ్రాం అధికారి డాక్టర్ కే. వి . సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

# జాతీయ అవార్డు పొందిన దినేష్..!

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్16:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని దినేష్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ జాతీయ అవార్డు పొందడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో మరింత సామాజిక బాధ్యత నాపై పెరిగిందని సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. డిసెంబర్ 15 న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు ను దినేష్ కు నిర్వాహకులు నల్ల రాధ కృష్ణ అందజేశారు.






# మొబైల్ కేర్ ప్రారంభోత్సవం


**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 16:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన నజీర్ మొబైల్ కేర్ షాప్ ను బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జమీల్, సలీం, జమాల్, అంజాద్, సల్మాన్, అజర్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యమనేత ఆర్ కృష్ణయ్యను కలిసిన బిసి నేత పొలవేన ప్రశాంత్



**అక్షరవేదం/పెద్దపల్లి:** రెండోసారి బిజెపి రాజ్యసభ సభ్యులుగా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన బిసి టైగర్ బిసి ఉద్యమనేతకి ఆర్ కృష్ణయ్యను బిసి నేత పొలవేన ప్రశాంత్ అభినందించారు. కృష్ణయ నాయకత్వములో బిసి వర్గల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపి గా అవకాశం కల్పించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు..




**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి రూరల్ మండలం హనుమంతుని పేట గ్రామంలో పూదరి ఐలయ్య 58 వృత్తి రిత్య తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు కాగా బాధితుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు చికిత్స అందిస్తున్న గ్రామస్తులు, ఐలయ్యకు చెట్టు పై నుండి పడడంతో కాలు, చెయ్యి విరిగి గాయాలు కావడంతో నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

# ముగ్గురు పేద యువతుల పెళ్ళిళ్లకి చేయూత

**- భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి**

**అక్షరవేదం/జగిత్యాల,డిసెంబర్ 16 డిసెంబర్:** జగిత్యాల జిల్లాకొండాపూర్ గ్రామానికి చెందిన గాజూరి విజయలక్ష్మి కీ.శే. శ్రీనివాసాచారి కూతురు అశ్వినిరాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన "అట్కాపురం రాజన్న రాజవ్వకూతురు ప్రవళికస్థానిక జగిత్యాల కు చెందిన పేరాల గంగాధర్ రాధకూతురు నిఖితఅనే ముగ్గురు యువతుల వివాహం నిశ్చయం అయ్యింది. వారి కుటుంబాలు ఆర్థికంగా మరియు ఆరోగ్యం పరంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహఆశీస్సులతోసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలోసంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శ్రీ గోగుల శశిధర్ దీప్తి వూటూరి భాస్కర్ గంగ వడ్ల మురళి సుమగుండ రాజశేఖర్ అర్చన,చిటుమల్లలక్ష్మీనారాయణ జయశ్రీ చౌడారపు శ్రీనివాస్ శైలజబట్టు రాజేందర్ - శ్రీలత ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు ఒక్కొక్కరికి 14,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతిసెట్,కన్యాదానతాంబూలం చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25KGs బియ్యం ను ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, ఎర్ర సత్తయ్య , గుండ రాజశేఖర్, వూటూరి భాస్కర్ , గోలి రాజేశ్వర్ రెడ్డి, అమనగంటి నాగభూషణం, మామిడాల చంద్రయ్య , గందె శ్రీకంత్ , గట్టు రాజేందర్, గూడూరు మురళీధర్ రావు, జైశెట్టి రాజ్ కిషన్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పాల్గొన్నారు.

# లైసెన్స్ తుపాకిని పోలీసులకి అప్పగించిన మోహన్ బాబు..



అక్షర వేదం/హైదరాబాద్: సెంబర్ 16: మంచు ఫ్యామిలీ వివాదంలో ట్విస్ట్ చోటు చేసుకుంది. కుటుంబంలో జరిగిన గొడవపై మంచు కుటుంబ సభ్యులు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో మంచు విష్ణు, మంచు మనోజ్ ల స్టేట్ మెంట్లను పోలీసులు రికార్డు చేశారు. అయితే, ఇప్పటి వరకు మంచు మోహన్ బాబు మాత్రం పోలీసులను కలుసుకో లేదు. ఆయన నుంచి తాము ఎలాంటి స్టేట్ మెంట్ రికార్డు చేయలేదని పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపారు.గొడవల నేపథ్యంలో లైసెన్స్ డ్ రివాల్వర్ ను హ్యాండో వర్ చేయాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేయగా మంచు విష్ణు తన గన్ ను అప్పగించారు. అయితే, మోహన్ బాబు మాత్రం తన లైసెన్స్ గన్ ను పోలీసులకు సోమవారం రోజున అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట లోని తన యూనివర్సిటీకి వెళ్లారు.అనంతరం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో తన వద్ద ఉన్న డబుల్ బ్యారెల్ లైసెన్సుడ్ గన్ ను పీఆర్ ఓ ద్వారా డిపాజిట్ చేయించారు.

# ఒడిస్సా కార్మికులకు పాత బట్టలను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్...



అక్షరవేదం/పెద్దపల్లి:పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని ఎల్.ఎమ్.ఎన్ ఇటుక బట్టీలలో పెద్దపల్లి పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్, పనిచేస్తున్న కార్మికులకు అందజేశారు, నిత్యం మన ఇళ్లలో ఆన్లైన్లో ఎన్నో డబ్బులు వేచించి బట్టలు తీసుకోవడం జరుగుతుంది, కానీ ఒకానొక సందర్భంలో పార్టీ సైజులు మనకన్నా చిన్నగా గాని పెద్దగా గాని రావచ్చు, అలాంటివి,నిత్యం మన పిల్లలకు గానీ మన కుటుంబ సభ్యులకు గానీ వేసే బట్టలు చిన్నగా అయినవి ఉంటుంటాయి వాటిని ఇటికబట్టిలలో ఒడిస్సా కార్మికులు, వారి పిల్లలు నివసిస్తూ ఉంటారు. కాబట్టి వారికి డొనేట్ చేయడం చాలా మంచిదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ...ఈరోజు ఎల్ఎంఎన్ ఇతికబట్టిలలో బట్టలు డొనేట్ చేయడం చాలా ఆనందంగా ఉందని మీరు కూడా మీ ఇళ్లలో సైదులు మీకు సరిపోకుండా పక్కకు పడేస్తూ ఉంటారు. అలా పడేయకుండా ఇలాంటి ఒడిస్సా కార్మికులకు డొనేట్ చేయడం చాలా బాగుంటుందని చాలా ఆనందాన్ని ఇస్తుందని అన్నారు, అదేవిధంగా పెద్దపల్లి మండలంలో గాని పట్టణంలో గాని ఎవరైనా దాతలు ఉండుంటే వారు కూడా ఇళ్లలో పక్కన పడేసిన బట్టలు ఇలాంటి కార్మికులకు ఇవ్వాలని ఎందుకంటే వారు మనం వాడిన బట్టలు కూడా ఇస్తుంటే వారు వేసుకొని చాలా ఆనందిస్తున్నారని, ఎవరి ఇండ్ల వద్దన్నా బాగున్న బట్టలు ఉంటే ఒడిస్సా కార్మికులకు, వారి పిల్లలకు ఇవ్వాలని లేదంటే మమ్మల్ని సంప్రదించిన మేము తీసుకెళ్లి వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు, ఎవరైనా ఇంటివద్ద బట్టలు ఉండి ఉంటే మమ్ములను సంప్రదించాలని కోరారు.

# నేన్నాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి...

- ప్రతి గ్రామం సందర్శించాలి, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలి : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్

అక్షర వేదం/నెన్నెల్: రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నాల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, సానుభూతి పరుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్స్ వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి . పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని, ప్రతి గ్రామం సందర్శించాలి, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎస్ఐ ప్రసాద్ ఉన్నారు.



# విశ్వ శాంతికై 21 నుండి 31 వరకు 'పత్రీజీ ధ్యాన మహా యాగం-3'

- ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 16 (అక్షర వేదం) : విశ్వ శాంతిని కాంక్షిస్తూ డిసెంబర్ 21 నుండి 31 వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం-3 కార్యక్రమం నిర్వహిస్తున్నామని ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వ శాంతికి, సకల ప్రాణి కోటి రక్షణకై పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీని పత్రీజీ స్థాపించారని అన్నారు. ధ్యానానికి సంగీతాన్ని జోడించిన పత్రీజీ ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా ధ్యాన ప్రచారం చేశారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి వరల్డ్ మెడిటేషన్ డేగా డిసెంబర్ 21ను ప్రకటించడం అదే రోజు ధ్యాన మహా యాగం ప్రారంభం కావడం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ధ్యానులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందన్నారు. భూమి మీద శాంతి రావాలి అంటే ప్రతీ ఒక్కరూ ధ్యానం చేయాలనేది పత్రీజీ లక్ష్యం అన్నారు. కడ్తాల్ మహేశ్వర పిరమిడ్ మహా శక్తి క్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి 10 లక్షల మంది ధ్యానులు పాల్గొననున్నారని, వారికి ధ్యాన అన్న ప్రసాదం 12 రోజులు జరుగుతుందన్నారు. డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని 11 రోజుల పాటు 225 గంటల అఖండ ధ్యాన మహాయాగం జరగనుందని వివరించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన యాగం 21న సా. 5 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. సంగీత ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, పత్రీజీ వీడియో సందేశం, సత్సంగాలు, సాంస్కృతి కార్యక్రమాలు, ఆట లు, పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు జగదీష్ బాబా, జ్ఞాన వత్సల స్వామి, ఎర్రాప్రగడ రామకృష్ణ, శ్రీ దాజీ, శ్రీధర్ స్వామి నిత్తె సేవిని దేవి, నిత్య విద్యానంద భారతి, బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, మదన్ గుప్తా, స్వామి సిద్ధ యోగేశ్వర యోగిలతో గురు సమ్మేళనం ఉంటుందన్నారు.పిరమిడ్ మెడిటేషన్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ బుద్ధ, సేత్ బాలకృష్ణ, మారం శివ ప్రసాద్, నిర్మల, సాంబశివరావు, దూళిపూడి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులపై ద్వేషంతోనే ఖనిలో రాములన్న స్తూపం కూల్చివేత..!




అక్షరవేదం/గోదావరిఖని: డిసెంబర్16: కామ్రేడ్ యు రాములు స్తూపం కూల్చివేతకు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ బాధ్యత వహించాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ డిమాండ్ చేశారు.సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కార్మికోద్యమ నేత అమరుడు కామ్రేడ్ రాములన్న స్థూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ కూల్చి వేసిన స్థలం సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ, రాములన్న స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో మున్సిపల్ అధికారులు, జాయింట్ కలెక్టర్ గా ఉన్న అరుణ శ్రీ కమ్యూనిస్టులపై ఉన్న గుడ్డి ద్వేషాన్ని ప్రదర్శించి, కమ్యూనిస్టులు దేవాలయాలుగా భావించే స్థూపాన్ని కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కార్మికులు, ప్రజలు అభిమానంతో నిర్మించుకున్న అమరుడు యు రాములు స్థూపాన్ని ఈరోజు తెల్లవారుజామున దొంగ చాటుగా కూల్చివేయడం అప్రజాస్వామికం అన్నారు. స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఇప్పటికైనా జోక్యం చేసుకొని మరో చోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని కోరారు. కమ్యూనిస్టుల స్థూపాన్ని కూల్చివేసి అవమానించిన జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ పై సిఎం రేవంత్ రెడ్డి కి ఫిర్యాదు చేస్తామన్నారు. స్తూపం కూల్చివేతకు పూర్తి బాధ్యత జాయింట్ కలెక్టర్ వహించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా స్థూపాన్ని కూల్చివేసిన జాయింట్ కలెక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన లోనాయకులు ఆడెపు శంకర్, గూడూరు వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, పెండ్యాల రమేష్, కల్వల రాయమల్లు, నాని బాబు, కట్ట తేజేశ్వర్, ఇనుగాల రాజేశ్వర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేతుల్లో మోసపోయిన మరో వర్గం

- సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు
- మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- ఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లకు బిజెపి పార్టీ మద్దతుగా ఉంటుంది

అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 16: సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మొదటి దఫా కేసీఆర్ పాలన నిజాం ప్రభుత్వ పాలనపోయి నేడు రేవంత్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలన వచ్చిందని.పదవి కొరకు ఎన్నికల ముందు కన్నా ముమ్మరంగా ఢిల్లీకి మూటలు మోస్తూ సంవత్సర కాలంలో 80 రోజులకు పైగా ఢిల్లి చుట్టూ చక్కర్లు కొట్టే సమయం ఉంది కానీ,నమ్మి ఓట్లు వేసి గెలిపించిన దాదాపు 20 వేల మంది సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దగ్గరకు వచ్చే సమయం మాత్రం లేదా అని ప్రశ్నించారు.సమగ్ర శిక్షా అభియాన్ ను విద్యా శాఖలో విలీనం చేయాలన్నారు.పెండింగ్ వేతనాల పూర్తి బకాయిలు చెల్లింపు మరియు ఇక నుండి క్రమం తప్పకుండా సమయానికి వేతనాలు చెల్లించాలి.ఉద్యోగ భద్రతతో పాటు వారికి 10 లక్షల రూపాయల కుటుంబ ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేయాలని పదవీ విరమణకు దగ్గరలో ఉన్న వారికి విరమణ బెనిఫిట్లు అందించాలన్నారు.





# నిక్షయ్ శిబిరాన్ని పర్యవేక్షించిన జిల్లావైద్య అధికారి...



అక్షర వేదం/బసంత్ నగర్: పెద్దపల్లి జిల్లా బసంత నగర్ లోని వడ్డెర కాలనీలో నిర్వహించుచున్న నిక్షయ్ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా . అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించు చున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట, ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు.వడ్డెర కాలనీ, బసంత నగర్ లో నిర్వహించిన శిబిరం నందు (37) తెమడ పరీక్షలు , అప్పన్నపేట యందు (19) తెమడ పరీక్షలు సేకరించారు. వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ దయాగ్నోసిస్ కేంద్రము కు పంపించారు . అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి (పో (గాం అధికారి డాక్టర్ కే. వి . సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు

# బల్దియాలో నోళ్లు తెరుచుకున్న మ్యాన్ హెూళ్లు...!

- రోడ్డుపై ప్రయాణించాలంటేనే జంకుతున్న ప్రజలు..!!



అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 16: రామగుండం కార్పొరేషన్ పరిధి లోని ప్రతి డివిజన్లో ఎక్కడో చోట మ్యాన్ హెూల్ డామేజ్ అయి.. నోళ్లు తెరుచుకున్న.. పట్టించుకోని అధికారులు.కార్పొరేషన్ అధికారులకు ప్రజలు నిత్యం డ్రైనేజీ సమస్యలు, మాన్ హెూల్స్ సమస్యలు, మంచినీటి సరఫరా లో లీకేజీలపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. 26వ డివిజన్ మార్కండేయ కాలనీ ప్రధాన రోడ్డుపై గత కొన్ని నెలలుగా మాన్ హెూల్ డ్యామేజ్ అయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కార్పొరేషన్ లో అధికారులు అలంకార ప్రాయంగా ఉన్నారే తప్ప ఎలాంటి పరిష్కారం చేయడం లేదని స్థానిక ప్రజలు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా స్థానిక ప్రజలు సూచికలు ఏర్పాటు చేశారు అలాగే మెడికల్ కాలేజీ ప్రక్కనే రోడ్డుపై మెడికల్ కాలేజీ అవసరం కొరకు మంచినీటి వాల్ ఏర్పాటు చేశారని, అక్కడి గుంతను మాత్రం పూడ్చకుండా వదిలేశారని నిత్యం ఈ దారి గుండా ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు వందలాదిగా ప్రయాణిస్తారని స్కూల్ బస్సులు ఆటోలు నిత్యం తిరుగుతూ ఉంటాయి. మూల మలుపు వద్ద ఈ గుంత ఉండడం వల్ల డేంజరస్ స్పాటుగా మారి పలు ప్రమాదాలు కూడా జరిగాయని దీనిపై కాలేజీ నిర్వాహకులకు, మున్సిపల్ వారికి తెలిపినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మంచినీటి సరఫరా లో కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సరఫరా లీకేజీలు పరిష్కరించడంలో సంబంధిత సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు వాపోతున్నారు. బల్దియా అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# రాములు స్థూపం కూల్చివేతకు నిరసన ధర్నా..!




**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 16:** కామ్రేడ్ యు రాములు స్థూపాన్ని కూల్చివేసిన మున్సిపల్ అధికారుల చర్యలను సిపిఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యూ జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండించాయి. సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కామ్రేడ్ రాములన్న స్థూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖనిలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ లు మాట్లాడుతూ.. గత 2004 సంవత్సరంలో కామ్రేడ్ రాములన్న హత్యకు గురయ్యాడని కామ్రేడ్ రాములన్న కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, హక్కులకు సాధన కోసం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక విధానాల వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు నిర్వహించాడని అన్నారు. అలాంటి పోరాట యోధుడి స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో మున్సిపల్ అధికారులు యు రాములు స్థూపాన్ని అర్ధరాత్రి కూల్చివేయడం దుర్మార్గమని మున్సిపల్ అధికారుల చర్యలను సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని అన్నారు. కార్మికుల, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అధికారులు గుర్తించాలని ఇప్పటికైనా మరోచోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని అధికారు లను డిమాండ్ చేశారు. ఈ నిరసన లో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు బి అశోక్, చిలుక శంకర్, ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, కొల్లూరి మల్లేశం, సమ్మెట తిరుపతి, ఐ సాంబయ్య, ఆర్ రాయమల్లు, గుండు రాజయ్య, నర్సయ్య, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి:ఎపిఎ జి.యం



**అక్షర వేదం,రామగిరి/పెద్దపల్లి:** పని గంటలు పెంచుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు సోమవారం నిర్వహించిన అవగాహణ కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు,సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు,ఎస్వోటుజియం బండి సత్యనారాయణ,ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు,ఐఈ డిజియం కె.చంద్రశేఖర్,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి,ఇంచార్జ్ మేనేజర్ యం.రమేష్,సీనియర్ పి.ఓ మతీన్ హుస్సేన్,అధికారులు ఎల్.రవిచంద్ర,విక్రమ్,పిట్ సెక్రెటరిలు గంగాధర్,కొమురయ్య,ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అక్రమ కేసులపై లేతాకుల రఘుపతి రెడ్డికి అండగా ఉంటాం.కేటీఆర్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,డిసెంబర్ 16:** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను ఎప్పటికప్పుడు ఎండగ డుతున్న BRS సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి మీద అక్రమ కేసులు పెట్టిన విషయం విదితమే. తెలంగాణ భవన్‌లో BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి అక్రమ కేసుల గురించి వివరించినమాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మరియు లేతాకుల రఘుపతి రెడ్డి కేటీఆర్ మాట్లడుతూ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజలకిచ్చిన హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాడుదామన్నారుఈ సందర్బంగా కేటీఆర్ ని కలిసిన కార్పొరేటర్లు నాయకులు దొంతిరి హరిశంకర్ రెడ్డి కొల్తూరి మహేష్ ఎడవెల్లి రఘువర్దన్ రెడ్డి జావేద్ ఖాన్ మరియు అమృత గౌడ్ కృష్ణారెడ్డి కృష్ణమూర్తి నాగరాజు లోకేష్ రెడ్డి జాకీర్తదితరులు పాల్గోన్నారు.



# సింగరేణి కంపెనీలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ డిపెండెంట్ ఉద్యోగాలు పరిష్కరించాలి

- కేంద్రమంత్రి బొగ్గు గని శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతాం



**అక్షరవేదం/రామగిరి:** రామగిరి మండలం సెంటనరి కాలనీలో బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో పెండింగ్లో ఉన్న విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని లేనిపక్షంలో వీరందరిని తీసుకుని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కొన్ని సంవత్సరాలుగా కార్మిక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్న కూడా సింగరేణి కంపెనీ వీరుని పట్టించుకోకపోవడం బాధాకరం గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితికి వచ్చాయి.అయినా కూడా సింగరేణి అధికారులు కార్మికుల గోడు వినడం లేదు కుమారుని కు లేక అల్లుడికో, కూతురుకు ఉద్యోగమిద్దామనుకొని మెడికల్ అన్ ఫిట్ అయిన తర్వాత కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వమంటే సింగరేణి కంపెనీ మీ పేర్లు తప్పు ఉన్నాయని మీ కులాలు వేరు ఉన్నాయని వారిని ఇబ్బంది చేస్తూ ఉద్యోగం ఇవ్వడం లేదు లేనిపక్షంలో 25 లక్షల రూపాయలు కూడా ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అధికారుల తీరు మారడం లేదు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ విజిలెన్స్ కేసులో పరిష్కరించాలని చెప్పినా కూడా వాళ్లు మాట వినలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐఎన్టిసి నాయకులు కూడా ఈ యొక్క సమస్యను పరిష్కరించడం లేదు.వీరి సమస్యను పరిష్కరించకపోతే విజిలెన్స్ కేసులో ఉన్న కార్మిక కుటుంబ సభ్యులందరిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దగ్గరకు తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలాగా చూస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిజెపి మొలుమూరి శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్,కందుల రమేష్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరెకుల సంక్షేమ భవన నిర్మాణ పత్రం అందజేత

- మంత్రి పొన్నం ప్రభాకర్ నుండి అందుకున్న కమిటీ సభ్యులు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి. బోడుప్పల్ డిసెంబర్ 16:** ఆరెకుల సంక్షేమ సంఘం ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాన్ని ఆరె కుల నాయకులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అందజేశారు.కుల సంఘానికి కేటాయించిన ఒక 1ఎకరం స్థలంలో భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ అనుమతి పత్రాన్ని ఆరె కుల సంఘ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆరెకుల సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు మాట్లాడుతూ అన్ని కులాలతో పాటు మాకు సంబంధించిన ఆరె కుల సంక్షేమ సంఘానికి ఒక ఎకరం భూమిని గత ప్రభుత్వంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్ని కుల సంఘాలకు స్థలాన్ని కేటాయించడం జరిగింది. మరియు ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అనుమతి పత్రాన్ని తీసుకోవడం జరిగింది. వారికి సంఘం తరఫున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్వయంగా వారి చేతుల మీదుగా మేము ఈ నిర్మాణం పర్మిషన్ పత్రాన్ని తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో 33 జిల్లాలలో ఉన్నటువంటి ఆరే కుల బంధువులందరికీ మనవిఏమనగా రాజకీయాలు వేరు పార్టీలు వేరు, అభివృద్ధి వేరు, ఇక్కడ ఒకరు బీఆర్ఎస్ పార్టీలో ఉండొచ్చు,ఒకరు కాంగ్రెస్ లో ఉండొచ్చు, ఇంకొకరు బిజెపిలో ఉండొచ్చు, ఇంకొకరు కమ్యూనిస్టులో ఉండొచ్చు ఎవ్వరైనా ఏ పార్టీలైనా కొనసాగవచ్చు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా అందరం కలిసి ఒక సమన్వయ కమిటీని వేసుకొని ముందుకు సాగుదాం అన్నారు. ఆరె కులం సంగం అధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ పత్ర తీసుకోవడం జరిగింది. ఇది మన సంక్షేమ భవనాన్ని కట్టడానికి స్వయంగా మన నిధులతోనే కట్టడానికి ఆర్డర్ ప్రొసీడింగ్ కాఫీ తీసుకోవడం జరిగింది. ఇది చాలా సంతోషమైన విషయం మన భవనాన్ని స్వయంగా కట్టుకొని దానికి శంకుస్థాపన చేపించి ప్రారంభం చేపించుకోవాలి దీని గురించి మన రాష్ట్ర స్థాయిలో ఉన్న మన ఆరే కుల బాంధవులు అందరూ దయచేసి పార్టీలకు అతీతంగా మనందరం కలిసి సమీక్షంగా సమావేశాలు పెట్టుకొని ఈ భవనాన్ని ప్రారంభించుకుందాం భవనాన్ని నాలుగు అంతస్తులో నిర్మించుకొని ప్రతి అంతస్తు ఒక వేదికగా చేసుకొని మన కులస్తులకు, రాబోయే తరానికి అండగా నిలబడదాము.కాబట్టి దయచేసి మీరందరూ పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు,రాష్ట్ర అధ్యక్షుడు రేకేందర్ చలపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జెండా అంబయ్య, సోమిడి శ్రీనివాస్ తిప్పారపు మల్లేశం, అముదాపురం కృష్ణాజి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు శంకర్ రావు, ఆరే యువసేన రాష్ట్ర అధ్యక్షుడు దోనే శివాజీ, కుడుతాల రాజా శ్రీను తదితరులు పాల్గొన్నారు. జై తెలంగాణ జై చత్రపతి శివాజీ జై భవాని పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరమర్శించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

**అక్షర వేదం/హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 16:** వేలేరు మండల కేంద్రానికి చెందిన మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ సోమవారం వేలేరు మండల కేంద్రానికి చెందిన "కన్నెబోయిన రాజయ్య మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ గారు విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను కల్పించారు. వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కేంద్రానికి "కన్నెబోయిన (కారం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్స్ న్ గారు అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, నియోజక నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే



**అక్షర వేదం/మంథని:** మంథని మున్సిపాలిటీ పరిధి ఐదవ వార్డు కూచిరాజుపల్లి లో సోమవారం రోజున మున్సిపల్ వార్డు ఆఫీసర్ శ్రీనివాస్ ఇంటింటి సర్వే నిర్వహించారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకుంటూ సమగ్ర సర్వే నిర్వహించారు.

# యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది



**అక్షర వేదం/మంథని:** యేసుక్రీస్తు మానవులపైన చూపించిన ప్రేమ,త్యాగం వెలకట్టలేనిదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. సోమవారం మంథని మండలంలోని ఎక్లాస్ పూర్, నెల్లిపల్లి,సూరయ్యపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దాగినవన్నారు.క్రిస్మస్ కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయరాజు, కలువల శామ్యూల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, అడిచర్ల కరుణాకర్, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ పరిశ్రమల పునరుద్ధరణ చేయాలి....



**అక్షర వేదం/ముషీరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో లెదర్ పరిశ్రమల పునరుద్ధరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం పై తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ నేతృతంలో హొటల్ దసపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి లీడ్ క్యాప్ ను పునర్దించి ప్రత్యేక చైర్మన్ డైరెక్టర్లు లను నియమించాలని కోరుతూ మెమోరండం అందజేశారు. అనంతరం ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించిన రెండు లెదర్ పార్కులను వెంటనే ప్రారంభించాలని కోరారు. లిడ్ క్యాప్ ను పునర్దించి దానికి ప్రత్యేక చైర్మన్ డైరెక్టర్లు లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని విజ్ఞప్తి వేశారు. అలానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లెదర్ పార్కులను ప్రారంభించి మాస్టర్ ట్రైనింగ్ చేసిన ఆర్టిజన్స్ కి మాదిగ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక అభివృద్ధి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొలుగు రాజు, డాక్టర్ చీమ శ్రీనివాస్, వెంకటయ్య, హనుమంతు, సాయిబాబా, రాంబాబు, నరసయ్య, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్, జంగా సుదర్శన్, మాస్టర్ మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసి నల్లబెల్లి నూతన ఎస్ఐ

**అక్షర వేదం/నర్సంపేట, డిసెంబర్ 16:** నల్లబెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన వి. గోవర్ధన్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.ఐ కి సూచించారు.

